

8

జాన్వీ కపూర్‌కు బిర్లా వారసురాలు 5 కోట్ల కాస్ట్లీ గిఫ్ట్...


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -42 ఆదివారం 13 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


## రూ.700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ

- నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం
- ఢిల్లీ, ముంబై, లక్నోలలోని ఆస్తులు జప్తునకు రంగం సిద్ధం
- నకిలీ విరాళాలు, అద్దెల ద్వారా అక్రమంగా సంపాదించారని ఈడీ ఆరోపణ




న్యూ ఢిల్లీ ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):
నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.700 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు ప్రారంభించింది. నేషనల్ హెరాల్డ్‌ను ప్రచురించే ఏజేఎల్ సంస్థను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున వాటా ఉంది. మిగతాది 2లో...

## బిల్లులపై నిర్ణయానికి 3 నెలల గడువు

### రాష్ట్రపతికి డెడ్ లైన్ విధించిన సుప్రీంకోర్టు...

- గడువు దాటితే కారణాలు చెప్పాలన్న సుప్రీంకోర్టు.
- రాష్ట్రపతి తిరస్కరిస్తే కోర్టును ఆశ్రయించవచ్చని ప్రభుత్వాలకు సూచన
- మంత్రి మండలి సలహా మేరకే గవర్నర్ల నిర్ణయాలు ఉండాలని స్పష్టీకరణ
- తమిళనాడు ప్రభుత్వ పిటిషన్ పై విచారణలో సుప్రం కీలక వ్యాఖ్యలు





న్యూ ఢిల్లీ ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):
ఇకపై బిల్లుల ఆమోదంలో జాప్యానికి తావుండరాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను గవర్నర్‌లు నిర్ణీత సమయంలో ఆమోదించాల్సిందేనని ఉద్ఘాటించింది. లేదంటే వారి చర్యలను న్యాయ సమీక్షకు గురిచేస్తామని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన బిల్లులను కూడా మూడు నెలల్లోపు పరిష్కరించాలని ఆదేశించింది. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానం నేడు సంచలన తీర్పు వెలువరించింది. మిగతా 2లో

## వనజీవి రామయ్య ఇక లేరు

### గుండెపోటుతో కన్నుమూత కోటికిపైగా మొక్కలు నాటి దేశ విదేశాల్లో ఖ్యాతి



ఖమ్మం, ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):అశోకుడు మొక్కలు నాటించాడనే సంగతి పుస్తకాలకే ఎందుకు పరిమితమవ్వాలి? ఆ చొరవను మనం ఆచరణలోనూ చూపలేమా? అనే గొప్ప సామాజిక స్పృహ ఆయనది! బొమ్మలతో ఆడుకునే ఐదేళ్ల ప్రాయంలో పచ్చదనం మీద ప్రేమతో మొక్కలు నాటారాయన! మొక్కలు నాటేందుకు ఖర్చుల కోసం కొంతభూమిని అమ్మేందుకూ వెనుకాడలేదాయన! పుటుక నీది.. చావు నీది బతుకంతా దేశానిది అని కాళోజీ అంటే.. బతుకంతా ప్రకృతి సేవలోనే గడిపి.. మొక్కలు నాటడాన్ని, వాటిని పరిరక్షించడాన్నే కర్తవ్యంగా భావించి.. ఏకంగా కోటికిపైగా మొక్కలు నాటి వనజీవిగా పేరొందిన దరిపల్లి రామయ్య (79) కన్నుమూశారు. మిగతాది 2లో...

## 33 మందితో వైసీపీ రాజకీయ సలహా సంఘం...

- కన్వీనర్ గా సజ్జలపీఏసీని ప్రకటించిన జగన్
- వైసీపీ కీలకనేతలందరికీ స్థానం
- శాశ్వత ఆహ్వానితులుగా పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు



అమరావతి, ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):
వైసీపీ అధినేత జగన్ ఇవాళ తమ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీని ప్రకటించారు. ఈ పీఏసీలో 33 మంది సభ్యులు ఉన్నారు. ఎంపీలు అవినాశ్ రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రులు రోజా, విడదల రజని, కొడాలి నాని, మిగతాది 2లో...

## జమిలి ఎన్నికలతో సుస్థిర పాలన

### ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడంలేదు: వెంకయ్య




2లో

## అది రోడ్డు ప్రమాదమే

- పాస్టర్ ప్రవీణ్ మృతిపై పోలీసుల స్పష్టీకరణ
- ప్రమాద సమయంలో పనిచేయని బుల్లెట్ హెడ్‌లైట్..
- హైవే పక్కన కంకరపైకి వెళ్లడంతో స్కిడ్ అయిన బైకు
- ఆయనపై పడిన బుల్లెట్
- ఏ వాహనమూ ఢీ కొట్టలేదు
- 100 మందిని విచారించాం
- 400 సీసీ ఫుటేజీల పరిశీలన
- దర్యాప్తుపై ప్రవీణ్ కుటుంబ సభ్యులకు నమ్మకం
- ఏలూరు ఐజీ అశోక్ వెల్లడి





## రేపటి నుంచి భూ భారతి

### మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా..

- ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ, పరిశీలన
- ఆరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు
- తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా లోగో
- ఆరు నెలలపాటు ప్రతి రోజూ సమీక్ష
- ప్రతి మండలంలో సదస్సులు నిర్వహించాలి
- భూ భారతిపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- రేపు శిల్పకళా వేదికలో పోర్టల్ ప్రారంభం



## బాలికలదే పైచేయి

- ఇంటర్‌లో భారీగా పెరిగిన ఉత్తీర్ణత
- ద్వితీయ సంవత్సరంలో 83 శాతం మంది
- ప్రథమ సంవత్సరంలో 70% మంది పాస్
- గత పదేళ్లతో పోలిస్తే ఈ ఏడాదే అత్యధికం
- టాప్‌లో కృష్ణా... అట్టడుగున అల్లూరి జిల్లా
- రెండు సంవత్సరాల్లోనూ బాలికలదే పైచేయి
- సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కాలేజీలు



అమరావతి,ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):
ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. రెండో సంవత్సరం 83శాతం, మొదటి సంవత్సరం 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలను మంత్రి లోకేశ్ శనివారం ఉదయం 11గంటలకు విడుదల చేశారు. గత పదేళ్లలో ఎప్పుడూ లేనివిధంగా అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాదే నమోదైంది. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. రెండు సంవత్సరాల్లోనూ బాలుర కంటే బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణత సాధించి సత్తా చాటుకున్నారు.

## చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు మృతి



## సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ



## రూ.700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ

(మొదటి పేజి తరువాయి)

తాజాగా... ఢిల్లీ, ముంబై, లక్నో నగరాల్లో ఉన్న ఏజేఎల్ ఆస్తులను ఈడీ గుర్తించింది. వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద చర్యలు చేపట్టింది. జప్తు చేయనున్న ఆస్తుల్లో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్ కూడా ఉంది. గతంలోనే ఈ ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. అయితే, ఇప్పుడు వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. యంగ్ ఇండియన్ సంస్థ ఏజేఎల్ ఆస్తులను ఉపయోగించి రూ.18 కోట్ల నకిలీ విరాళాలు, రూ.38 కోట్ల నకిలీ అద్దెలు, రూ.29 కోట్ల నకిలీ ప్రకటనల ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించిందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ దాదాపు నిర్ధారణకు వచ్చింది. అందుకే పీఎంఎల్ఏ కింద ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

## 33 మందితో వైసీపీ రాజకీయ సలహా సంఘం...

(మొదటి పేజి తరువాయి)

వెల్లంపల్లి శ్రీనివాస్, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, అంజాద్ బాషా, ఆదిమూలపు సురేశ్, నారాయణస్వామి, అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ముద్రగడ పద్మనాభం, సాకే శైలజానాథ్, నందిగం సురేశ్ తదితరులకు ఈ కమిటీలో స్థానం కల్పించారు.

ఈ రాజకీయ సలహాల కమిటీకి పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కన్వీనర్ గా వ్యవహరిస్తారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి సభ్యుల జాబితాలతో కూడిన ప్రకటన విడుదలైంది. కొందరిని తప్పించి... దాదాపు వైసీపీలో కీలక నేతలందరికీ ఈ కమిటీలో స్థానం లభించింది. ఈ పీఏసీలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు.

## వనజీవి రామయ్య ఇక లేరు

(మొదటి పేజి తరువాయి)

శనివారం ఉదయం గుండెపోటుతో ఆయన నిద్రలోనే మృతిచెందారు. ఆయన స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి. దరిపల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు 1946 జూలై 1న రామయ్య జన్మించారు. ఐదేళ్ల వయసు నుంచే మొక్కలు నాటేవారు. ముత్తగూడెంలో ప్రాథమిక విద్య పూర్తిచేశారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో పశువుల కాపరిగా మారారు. 1967లో జానమ్మను పెళ్లి చేసుకున్నారు. రామయ్య దంపతులకు కుమారులు సైదులు, సత్యనారాయణ, కనకయ్య, కూతురు సైదమ్మ ఉన్నారు. సైదులు, సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందారు. రామయ్య కుటుంబానికి గతంలో ఏడెకరాల భూమి ఉండేది. మొక్కలు నాటేందుకు ఖర్చులకోసం మూడెకరాలను రామయ్య అమ్మారు. రహదారుల వెంట మొక్కలు నాటుతూ, రోడ్ల వెంట ఉన్న చెట్ల వద్ద కాయలు ఏరి వాటి నుంచి వచ్చిన గింజలను ఖాళీస్థలాలు, కొండలపై జల్లుతూ ఉండేవారు. ఎవరైనా మొక్కలు కావాలని ఆయన దగ్గరకు వెళితే ఉచితంగానే గింజలు, మొక్కలను అందించేవారు. పచ్చదనంపై విస్తృత ప్రచారం చేయడమే కాకుండా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడం, 'వృక్షో రక్షతి రక్షితః' అంటూ నినాదాలు రాయడం చేసేవారు. ఇంట్లో గిన్నెలు, పాత్రలు, బీరువాలు, గోడలు ఎక్కడైనా ప్రకృతికి సంబంధించిన నినాదాలే రాసేవారు. తన కుమారుడు, కూతురు పెళ్లిళ్ల శుభలేఖపై కూడా మొక్కలు నాటాలని, వాటిని పరిరక్షించాలని నినాదాలను ముద్రించారు."వృక్షో రక్షతి రక్షితః" అనేది రామయ్య నమ్మిన నినాదం.. దాన్ని ఓ ఇనుప ప్లేట్‌పై రాసి మెడలో హారంగా వేసుకుని తిరిగేవారు. రామయ్య అద్భుతమైన శిల్పి కూడా. తన ఇంటి వద్ద గ్రానైట్ రాళ్లపై శిల్పాలను చెక్కేవారు. ఆ శిల్పాలపై కూడా వృక్షోరక్షతి రక్షితః అంటూ నినాదాలు చెక్కేవారు. 2000లో వనజీవి సేవలను గుర్తించిన నాటి సీఎం చంద్రబాబు, ఆనాటి ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల.. రామయ్యకు బైక్ బహూకరించి, దాని పెట్రోలు ఖర్చులకు నెలకు రూ.1500 మంజూరు చేశారు. నాటి టీడీపీ ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలోనూ రామయ్య పాలుపంచుకున్నారు. కాగా, రామయ్య కృషిని గుర్తించిన మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతిలో రామయ్య జీవితాన్ని పాఠ్యాశంగా బోధిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘికశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశం పొందుపరిచింది. రామయ్య మొక్కలపై ఉన్న ప్రేమతో తన నలుగురు మనవరాళ్లకు కబంద పుష్పం, చందన పుష్పం, వనశ్రీ, హరితారణ్య అనే పేర్లు పెట్టి మొక్కలపై తనకున్న ప్రేమను చాటారు. అయితే కరెన్సీ నోట్లపై మొక్కల ఫొటోలను ముద్రించాలని, గ్రీన్ కరెన్సీ రావాలని రామయ్య కోరుకునేవారు. ప్రభుత్వాల పెద్దలను కలిసినప్పుడు వారికి ఈ విషయాలనే చెప్పేవారు. కాగా, రామయ్య ప్రధానమంత్రులు, పలువురు ముఖ్యమంత్రుల నుంచి ప్రశంసలు పొందారు. నాటి చంద్రబాబు నాయుడుతో పాటు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సత్కారాలు పొందారు. 2013 ఏప్రిల్ 8న బెంగుళూరుకి చెందిన అకాడమీ ఆఫ్ యూనవర్సల్ గ్లోబల్ పీస్ అనే సంస్థ వారు వనజీవి రామయ్యకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు, ఉమ్మడి ఏపీలో సీఎంలు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, నాటి గవర్నర్ సుశీల్‌కుమార్ షిండే చేతుల మీదుగా రామయ్య ప్రశంసలు, సన్మానాలు అందుకున్నారు. 2017లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అందుకున్నారు. 2018లో మంత్రి తుమ్మల స్వయంగా రామయ్య ఇంటికి వెళ్లి డబుల్‌బెడ్రూం ఇల్లు కట్టించి ఇచ్చారు.

## జమిలి ఎన్నికలతో సుస్థిర పాలన

### ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడంలేదు: వెంకయ్య

తిరుపతి,ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):: 'ఐదేళ్ల పాటు ఏదో ఒక ఎన్నికల గురించి వ్యూహాలు పన్నుకుంటూ, ఎన్నికల మూడ్‌లోనే ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది. ఒకసారి గెలిస్తే ఐదేళ్లు స్థిరంగా ఉండి, అభివృద్ధి చేస్తామన్న భరోసా కూడా రాజకీయ పార్టీలకు వస్తుంది. అప్పుడే గట్టి నిర్ణయాలు తీసుకోగలుగుతారు. జమిలి ఎన్నికలతోనే ఇది సాధ్యమవుతుంది' అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు అన్నారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రాముఖ్యత, సవాళ్లు, ప్రభావం వంటి అంశాలపై శనివారం ఉదయం తిరుపతిలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జమిలి ఎన్నికల గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఏకకాల ఎన్నికలు మనకు కొత్తేమీ కాదన్నారు. 1952, 1957, 1962, 1967 సంవత్సరాల్లో పార్లమెంటు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయని గుర్తుచేశారు. ప్రస్తుతం రాజకీయ కారణాల వల్లే కొన్ని పార్టీలు జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయన్నారు. సగటు భారతీయ ఓటరు తెలివి, వివేచనను తక్కువ అంచనా వేయవద్దని పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

జమిలి ఎన్నికలతో సమయం మిగులుతుందని, ఖర్చు తగ్గుతుందని, మిగిలిన నిధులను సంక్షేమం, అభివృద్ధికి వినియోగించవచ్చని చెప్పారు. కాగా, పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని పూర్తిగా మార్చాలని వెంకయ్య కోరారు. ఏ పార్టీ తరఫున ఎన్నికయ్యారో ఆ పార్టీ నచ్చకపోతే పదవికి కూడా రాజీనామా చేసేలా చట్ట సవరణ చేయాలన్నారు. విద్య, వైద్య సౌకర్యాలు మినహా ఏది ఉచితంగా ఇస్తామని చెప్పినా, ఎవరు చెప్పినా అది అనుచితమేనని అన్నారు.ం

## రేపటి నుంచి భూ భారతి

హైదరాబాద్, ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):-భూభారతి లోగో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంత గొప్ప టెక్నాలజీ అయినా ప్రజలకు కనిపించదని, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా లోగోను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భూపరిపాలనలో భాగంగా ఈ నెల 14న 'భూభారతి చట్టం-2025'తో పాటు అమలు మార్గదర్శకాలను ప్రభుత్వం అమల్లోకి తేనుంది. ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కార ప్రక్రియను మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు. ఆ తర్వాత ఆరు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు. భూ సమస్యల పరిష్కారం, లావాదేవీల సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందుబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. శనివారం భూభారతి చట్టం-2025తోపాటు మార్గదర్శకాలపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు పది రకాల లోగోలు ప్రదర్శించగా.. సీఎం సున్నితంగా తిరస్కరించారు. ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా లోగోకు శనివారం రాత్రికల్లా తుదిరూపు కల్పించి ఆదివారం తనకు అందజేయాలన్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. భూభారతిని ప్రారంభించడమే కాకుండా ఆర్నెల్లపాటు నిశితంగా గమనించాలని, రోజువారీ సమీక్ష చే సి, సంస్కరిస్తేనే భూభారతి ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. విజ్ఞప్తులను ఆన్‌లైన్‌లో కాకుండా నేరుగా మండల కార్యాలయాల్లో స్వీకరించడం, వాటిని ఏ విధంగా పరిష్కరించాలనే అంశాన్ని ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు చేయాలని నిర్దేశించారు.

# అది రోడ్డు ప్రమాదమే

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై పోలీసుల స్పష్టీకరణ





రాజమహేంద్రవరం, ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త): పాస్టర్ ప్రవీణ్ మృతికి రోడ్డు ప్రమాదమే కారణమని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రమాద సమయంలో ఆయన వెళ్తున్న బుల్లెట్ హెడ్‌లైట్ పనిచేయలేదని, గంటకు 70 కిలోమీటర్ల వేగంతో పోతున్నారని అంచనా వేశామని తెలిపారు. రాజమహేంద్రవరం సమీపంలో హైవే పక్కన కంకరపైకి బండి వేగంగా వెళ్లడంతో స్కిడ్ అయి అర్ధ చంద్రాకారంలో రోడ్డు కిందకు జారి వర్షపు నీటి డ్రెయిన్‌లో పడిపోయారని ఫోరెన్సిక్ ల్యాబ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారని వెల్లడించారు. అక్కడున్న రాయి ప్రవీణ్ ముఖానికి బలంగా తగలడంతో గాయమైందని, కిందకు పడిపోయిన క్రమంలో ఆయనపై బుల్లెట్ పడిందని నివేదిక ఇచ్చారని తెలిపారు. ఏ వాహనం కూడా ఢీకొనలేదని వివరించారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో దర్యాప్తు వివరాలను వెల్లడించారు. గతనెల 24న ప్రవీణ్ హైదరాబాద్‌లో బయల్దేరినప్పటి నుంచి రాజమహేంద్రవరం సమీపంలో మృతి చెందిన ఘటన వరకు ముఖ్యమైన సీసీ ఫుటేజీలను ప్రదర్శించి వివరించారు.

'మార్చి 24 ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి ప్రవీణ్ (46) బయలుదేరారు. మార్గమధ్యంలో నాలుగుసార్లు మద్యం కొనుగోలు చేశారు. పెట్రోలు బంకులతో కలిపి ఆరు చోట్ల యూపీఐ ద్వారానే డబ్బులు చెల్లించారు. చిల్లకల్లులోని వెంకటసాయి ఫుడ్ ప్లాజా ఎదురుగా హైవేపై ఒకసారి, కీసర టోల్ గేటుకు 500 మీటర్ల దూరంలో మరోసారి, రామవరప్పాడు రింగ్‌రోడ్ వద్ద మూడోసారి కింద పడిపోయారు. ఈ మూడు ప్రమాదాల్లో ఆయనకు రాపిడి గాయాలయ్యాయి. బైక్ హెడ్‌లైట్ పగిలిపోయింది. రామవరప్పాడు రింగ్ వద్ద పడిపోయిన సమయంలో ఆటో డ్రైవరు చూసి పోలీసులకు చెప్పారు. పోలీసుల సూచనతో పక్కన పార్కులో సుమారు 2గంటలు విశ్రాంతి తీసుకున్నారు. పోలీసులకు తెలియకుండా మళ్లీ బుల్లెట్‌పై బయలుదేరారు. నయారా పెట్రోలు బంకు సమీపంలో రోడ్డు పక్కన ఏడు అడుగుల దిగువున ఉన్న ఎండిపోయిన వర్షపు నీటి డ్రెయిన్‌లో పడిపోయి మృతిచెందారు. ప్రమాదం 24న రాత్రి 11.42 గంటలకు జరిగింది. ప్రవీణ్ వాహనం వెంబడి వెళ్లిన వాహనాలను పరిశీలించాం. ఈ కేసులో సుమారు 100 మందిని విచారించాం. 400సీసీ ఫుటేజీలను పరిశీలించాం. దూరం నుంచి వస్తుండడం, హెడ్‌లైట్ లేకుండా కుడి వైపున సిగ్నల్ లైట్‌తో అజాగ్రత్తగా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగింది' అని ఐజీ వివరించారు.'ప్రవీణ్ బావ శామ్యూల్ వాలెస్ ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. కేసు తీవ్రత దృష్ట్యా అనుభవం గల అధికారులతో సిట్ వేసి 14 రోజుల్లో వేగంగా దర్యాప్తు చేశాం. ప్రవీణ్ కుటుంబ పరువును కాపాడాల్సిన బాధ్యత సమాజంపై కూడా ఉంది. అందువల్ల కొన్ని విషయాలు వెల్లడించలేం. వదంతులు వ్యాప్తిచేసిన 11 మందిపై కేసులు పెట్టి ఒకరిని అరెస్టు కూడా చేశాం. ఈ కేసు దర్యాప్తును ఇక్కడితో ముగిస్తున్నాం. అనుమానాలపై ఎవరి వద్దనైనా ఆధారాలు ఉంటే అందజేసి సహకరించాలని కోరాం. గురువారం వరకు గడువు ఇచ్చినా ఎవరూ ఇవ్వలేదు' అని ఐజీ తెలిపారు.

'ప్రవీణ్‌ను హత్య చేశారని, మృతదేహాన్ని తీసుకొచ్చి పడేశారని అనుమానాలు వ్యక్తం చేసిన వారెవరూ తగిన ఆధారాలు సమర్పించలేదు. ఆ కోణంలోనూ దర్యాప్తు చేశాం. దర్యాప్తుపై ప్రవీణ్ భార్య సహా కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేయలేదు. పోలీసులపై వారికి విశ్వాసం ఉంది. సామాజిక మాధ్యమాల ద్వారా ఎవరైనా ఊహాగానాలు, వదంతులు వ్యాప్తి చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు' అని ఐజీ హెచ్చరించారు.

'పాస్టర్ ప్రవీణ్ మార్గమధ్యంలో నాలుగుసార్లు ఆగి మొత్తం రూ.2,842 విలువ చేసే మద్యం కొనుగోలు చేశారు. 24న మధ్యాహ్నం 12.24 గంటలకు హైదరాబాద్ సిటీలోని సవేరా లిక్కర్ మార్ట్‌లో రూ.950 మద్యం కొన్నారు. మధ్యాహ్నం 3.02కు కోదాడలోని శ్రీఆదిత్య వైన్స్‌లో రూ.670, సాయంత్రం 4.56కు విజయవాడ దగ్గర రూ.872, రాత్రి 10.12 గంటలకు ఏలూరులోని నిపన్స్ టానిక్ వైన్స్‌లో రూ.350మద్యం కొన్నారు' అని తెలిపారు.

'రాజమహేంద్రవరం రూరల్‌లోని నామవరంలో బైబిల్ కాలేజీ నిర్మాణానికి ప్రవీణ్ 510 గజాల స్థలం కొనుగోలు చేశారు. నిర్మాణ పనుల నిమిత్తం లాలాచెరువులోని ఒక గదిని కూడా అద్దెకు తీసుకున్నారు. కాలేజీ నిర్మాణ అవసరాలకు బుల్లెట్‌ని రాజమహేంద్రవరంలో ఉంచడానికి ఆయన హైదరాబాద్ నుంచి దానిపై బయల్దేరారు' అని ఐజీ చెప్పారు.

# బిల్లులపై నిర్ణయానికి 3 నెలల గడువు

(మొదటి పేజి తరువాయి)

తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచిన 10 బిల్లులను సుప్రీంకోర్టు క్లియర్ చేసిన నాలుగు రోజుల తర్వాత ఈ తీర్పు వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు ఉన్న అధికారాలను గుర్తు చేస్తూనే, బిల్లులను ఆమోదించకుండా నిరవధికంగా నిలిపి ఉంచడాన్ని కోర్టు తప్పుబట్టింది.

రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపితే, రాష్ట్రపతి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్దేశించిన గడువును అనుసరించాలని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆలస్యమైతే, అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రానికి తెలియజేయాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం అడిగిన ప్రశ్నలకు రాష్ట్రాలు సహకరించాలని సూచించింది.గవర్నర్ బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపినప్పుడు, రాష్ట్రపతి తిరస్కరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్‌కు బిల్లులను ఆమోదించే, నిలిపివేసే లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం ఉంది. అయితే, గవర్నర్ బిల్లులను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచడం, సదుద్దేశంతో వ్యవహరించకపోవడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది. బిల్లులను పునఃపరిశీలించిన తర్వాత తిరిగి పంపినప్పుడు, గవర్నర్ వెంటనే ఆమోదం తెలపాలని సూచించింది.రాష్ట్ర మంత్రి మండలి సలహా మేరకు గవర్నర్ పనిచేయాలని, ఒకసారి సభకు తిరిగి పంపిన బిల్లును రెండోసారి రాష్ట్రపతి పరిశీలనకు పంపకూడదని కోర్టు పేర్కొంది. గవర్నర్ బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి నిర్దిష్ట గడువు లేనప్పటికీ, ఆర్టికల్ 200 గవర్నర్‌కు బిల్లులను ఆమోదించకుండా, రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసే అధికారం ఇవ్వదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పు కాపీని అన్ని హైకోర్టులకు, రాష్ట్రాల గవర్నర్ల కార్యదర్శులకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

మంత్రి మండలి సలహా మేరకు బిల్లును నిలిపివేసినా లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపినా, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో నిర్ణయం తీసుకోవాలని సూచించింది. మంత్రి మండలి సలహాకు విరుద్ధంగా బిల్లును నిలిపివేస్తే, గరిష్టంగా మూడు నెలల్లో తిరిగి పంపాలని పేర్కొంది. పునఃపరిశీలన తర్వాత బిల్లును సమర్పిస్తే, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో ఆమోదం తెలపాలని కోర్టు ఆదేశించింది.

శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపడంలో జాప్యంపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. 2020 నాటి ఒక బిల్లుతో సహా 12 బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# దమ్ముంటే లోకల్ బాడి ఎన్నికలు పెట్టండి

**- సత్తా చూపెడతామన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి - బీఆర్ఎస్ పార్టీని ఓడిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని వెల్లడి**

- కాంగ్రెస్ పార్టీ అవినీతి పార్టీ, లంచగొండు పార్టీ
- కాంగ్రెస్ పార్టీలో ఎవరు సక్కగున్నారో చెప్పాలి?
- అందరి చరిత్ర తెలుసన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి
- సిఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుకొని మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులు అంతా దోపిడే
- ఇవాళ భూముల రెట్లు ఎందుకు పడిపోయాయి? కేసీఆర్ పాలనలో ఒక్క ఎకరం అమ్మితే ఆంధ్రాలో 10 ఎకరాలొచ్చేవి
- అనుకోకుండా తెలంగాణలో భూముల రెట్లు ఎలా పడిపోయాయి
- :లోకల్ బాడి ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదు? ఓడిపోతామనే భయంతోనే ఎన్నికలు పెట్టడం లేదు
- మీకు చేతకాకనే కదా? మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు







**వర్ధన్నపేట/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ ని ఎదుర్కొనే శక్తి లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. అందువల్లే లోకల్ బాడి ఎన్నికలు జరపకుండా ఆలస్యం చెస్తున్నారని వర్ణించారు. పార్టీ ప్రకటించిన ప్రతీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. ఈ సారి నిర్వహించబోయే ఎన్నికల్లో సత్తా చాటుకోకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని వెల్లడించారు. ఎంతో నమ్మకం ఉంటే తప్ప ఇలాంటి సవాల్ చేస్తారు? అన్న సంగతి చర్చగా మారింది. కాంగ్రెస్ పార్టీ అంటే అవినీతి, లంచగొండు పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుత నాయకులు ఎవ్వరు సక్కగున్నారో చెప్పాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మొదలుకుని మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల చరిత్ర ఆయనకు తెలుసని అంటున్నారు. తెలంగాణలో భూముల రెట్లు ఒక్కసారిగా ఎలా పడిపోయాయని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ పుణ్యమాని తెలంగాణ రాష్ట్రంలో భూముల రెట్లు అధికంగా ఉండేవని తెలిపారు. రాష్ట్రంలోని సన్నకారు, చిన్నకారు ఒక్కటి, రెండు ఎకరాలున్న రైతులు బిడ్డల పెళ్లిళ్లకు అమ్ముకోవాలనుకుంటే పూర్తిగా ధరలు పడగొట్టి రైతులను దిక్కులేని వారీగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రైతులు ఒక్క ఎకరం అమ్మితే ఆంధ్రాలో 10 ఎకరాల భూమి వచ్చేది అన్నారు. అలాంటిది రాష్ట్రంలో పూర్తిగా రియల్ ఎస్టేట్ పడగొట్టారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఋణమాఫీ పూర్తిగా మాఫీ చేయలేదన్నారు. మరి కొంత మంది రైతులు సాగునీరు అందించడం లేదని మొరపెట్టుకుంటున్నారు. వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో ప్రభుత్వాన్ని సాదించుకునేంత వరకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ అరెస్టులు పెట్టాలని చూస్తారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రతీ ఒక్కరికీ ఆయనే బాధ్యత తీసుకుంటానని భరోసా కల్పించారు. పర్మిషన్ తీసుకుని కేసీఆర్ నిర్వహించబోయే సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. పరిపాలన కొద్దీ రోజుల్లోనే ప్రజాభిప్రాయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఓటమి తప్పదని గమనించిన వారు ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేకపోవడం చేతగాని తనానికి నిదర్శనమైందన్నారు.







# పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ అనగదొక్కాలని చూస్తుంది








## -వర్ధన్నపే ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

**హనుమకొండ జిల్లా/బ్యూరో/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందని వర్ధన్నపే ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. శనివారం రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నేత .రాహూల్ గాంధీ , జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాజీపేట మండల పరిధిలోని మడికొండ గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇంచార్జిగా గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ, డాక్టర్ అంబేద్కర్, భారత రాజ్యాంగం చిత్రపటాలను చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.గ్రామ ప్రజలకు మహనీయుల గురించి,రాజ్యాంగం గురించి వివరించి వాటి విలువలను తెలియజేసారు.అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా గారు అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెడ్కర్, గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.తుర్కల శాపురంలో గ్రామన్ని దత్తాత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు.ప్రజలకు ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకొని రావాలన్నారు.యువకుల కోసం యువ వికాసం పథకం ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పిస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం, ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో,మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.మడికొండ డంపింగ్ యార్డ్ మార్చే అంతవరకు మీకు అండగా ఉంటూ నా సహాయ శక్తుల కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.మడికొండ ప్రాంతంలో నీటి సమస్య ఉంది అని నా దృష్టికి వచ్చింది దానికి తగు చర్యలు చేపట్టింది త్వరలోనే నీటి సమస్య తీర్చే విధంగా కృషి చేస్తానని ఆమె ఇచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు దూసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు నరసింహారెడ్డి, మడికొండ ఇన్చార్జి కందుకూరి పూర్ణచందర్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, రామాలయ చైర్మన్ అర్జున్, కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, వస్కుల నాగరాజు కాంటెస్ట్ కార్పొరేటర్లు బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, తో పాటు మండల, డివిజన్, స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య స్పూర్తితో మనమంతా మొక్కలు నాటాలి

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):**
పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటి సంరక్షించాలని, ఇదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శనివారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం గ్రామంలో స్వర్గస్తులైన పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడిగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించారని, ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని, జీవితంలో చివరి క్షణం వరకు మొక్కలు నాటారని మంత్రి తెలిపారు.పద్మశ్రీ వనజీవి రామయ్య వృక్షో రక్షతి రక్షితః అంటూ జీవితాంతం మొక్కల పెంపకంతో గడిపారని, మొక్కలు పెంచితే మానవ సమాజానికి మంచిదనీ, పచ్చదనం ఉంటేనే మనుషులు బతుకుతారు అనీ నమ్మే రామయ్య, చదువు లేకపోయినా,





చిన్న కుటుంబం ఐనా మొక్కలు పెంచడం కోసం జీవితాన్ని అర్పించారని మంత్రి తెలిపారు.గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వనజీవి రామయ్యకు ఏది అవసరమైతే ఆ సహాయం అందించడం జరిగిందని అన్నారు. సామాన్యులు మంచి పని సంకల్పం చేసుకొని చేస్తే ఏ స్థాయికి వెళ్తారో చెప్పేందుకు వనజీవి రామయ్య ఉదాహరణ అని అన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా ఆయన గుర్తుగా తలా ఒక మొక్క నాటి సంరక్షించాలని, అప్పుడు రామయ్య ఆత్మ శాంతిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తి మనమందరం కొనసాగించాలని, ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు ఐనా ప్రతి ఒక్కరూ పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు.వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగర కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎర్రబెల్లి కి ఆహ్వానం

**రాయపర్తి/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఈ నెల 14 జరుగబోయే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ శనివారం మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను హన్మకొండ లో ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించిన మండల కేంద్రానికి చెందిన ఆహ్వాన కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, మాజి జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, గారే నర్సయ్య,ఐత రాంచందర్,ఎండీ అక్బర్, ముద్ర బోయిన సుధాకర్, చందు రాము,ఐత రాజు,ఐత మల్లేష్,ఐత రవి,జంపి తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ ఐడియాలజీ, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - కార్పొరేటర్ పోతుల శ్రీమాన్




**హనుమకొండ/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):**
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సాబీర్ హెూటల్ జంక్షన్ నుండి జై బాపు, జై భీమ్, జై సంవిదాన్, అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించి చెప్పారు. అహింస, శాంతి సిద్ధాంతాలను పాటిస్తూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకై అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తిని, గాంధీజీ ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చేస్తున్న కుట్రల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టడం జరిగిందన్నారు. గాంధీజీ ఐడియాలజీని ముందుకు తీసుకుపోవడానికి, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజల్లో అవగాహన కల్పించడానికి, దేశంలోని బిజెపి వంటి విచ్ఛిన్నకర శక్తులు భారత రాజ్యాంగాన్ని మార్చడానికి చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏడాది కాలం పాటు రిలే నిరాహార దీక్షలు, పాదయాత్రలు చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, వేముల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుల బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మన్, బొమ్మతి విక్రమ్, బంక సరళ ఏదులాపురం లక్ష్మన్, డివిజన్ ఇన్చార్జిలు కూర వెంకట్, బోడా డిన్నా, నాగరాజు, డివిజన్ అధ్యక్షులు గాండ్ల స్రవంతి, శివాజీ, తక్కలపల్లి మనోహర్, కోడేపాక గణేష్, అనిల్, గుత్తికొండ సురేందర్, అనిత, రాణి, ఇందిరా బొమ్మతి రాకేశ్, సయ్యద్ మన్నన్, కొంటె సుకన్యా, సురేష్ బాబు, సిరబోయిన సతీష్, మహమ్మద్ ఖుర్షీద్, ముప్పిడి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జ్ఞాన యాత్రను విజయవంతం చేయాలి

## - జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు




**వరంగల్/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈనెల 14వ, తేదీన నిర్వహిస్తున్న జ్ఞాన యాత్రలో జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియా ముందు మాట్లాడుతూ అంబేద్కర్ వ్యక్తి మాత్రమే కాదు శక్తి అన్నారు. ఆయన కొందరికే పరిమితం కాదు అందరి చెందిన వారు అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే విధంగా అన్నివర్గాల వారిని భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా విజ్ఞాన యాత్రను నిర్వహిస్తున్నామని వివరించారు. 10 విభిన్న మతాలు, 25 వేల కులాలున్న భారత దేశంలో కాలమాన పరిస్థితులకు, ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకునే విధంగా రూపొందించారని వారు కొనియాడారు. భారత రాజ్యంగ విలువలను వివరిస్తూ, వరంగల్ ఎంజీఎం సెంటర్ నుంచి హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించే ఈ యాత్రలో దళిత, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, యువతతో పాటు అన్నివర్గాల ప్రజలు పాల్గొని, మహోన్నతమైన వ్యక్తి, మహనీయులైన అంబేద్కర్ కు నివాళులర్పించాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మారుపాక ఎల్లయ్య, రైల్వే జేఏసీ అధ్యక్షులు నర్సింహరావు, మాల మహానాడు జాతీయ నాయకులు మన్నె బాబురావు, డీబీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు రాంచందర్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కదారి కుమార్, జాతీయ మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు పనికల శ్రీనివాస్, విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బండి అశోక్, 50వ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకా హరిబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రోజు మణీంద్రనాథ్, మాల మహానాడు నాయకులు కాళేశ్వరపు రామన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక దందా ను అరికట్టడంలో జిల్లా అధికారులు విఫలం

## -సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్





**భూపాలపల్లి/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):**ఇసుక దందా ను అరికట్టడంలో జిల్లా అధికారులు విఫలం చెందారని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ చిట్యాల టేకుమట్ల మండలంలో విచ్చలవిడిగా ఇసుక దందా కొనసాగుతోంది నియోజకవర్గం లో ఉన్నటువంటి అన్ని మండలాలకు ఇతర నియోజకవర్గాలకు కూడా ఇక్కడి నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నా విషయం విదితమేనన్నారు. ప్రభుత్వ వర్కులకు లేదా ఇల్లు కట్టుకుంటే ఇసుకను తరలించాలని చెపూ చూనే విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. ఒకపక్క వేసవి ఎండలు విపరీతంగా కొడతా ఉన్నాయి చలి వాగు ప్రవహిత ప్రాంతాల్లో ఉన్నటువంటి త్రాగునీరు బోర్లు ఎత్తిపోతున్నాయి ప్రజలకు తాగడానికి కూడా నీళ్లు దొరికే పరిస్థితి రానున్న కాలంలో కానరావడం ఉండదన్నారు. అయినప్పటికీ ఇసుక దందా మాత్రం ఆగడం లేదు కనీసం ఇసుక తరలిస్తున్న వెహికల్స్ కి కనీసం కాగితాలు లేని పరిస్థితి డ్రైవర్ కులైసెన్స్ ఉండదు మైనర్ లె బండిని నడుపుతున్నారు వాళ్ళ ఇష్టానుసారంగా రోడ్డుపైన ఉరుకుతున్నారు అయినప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఈ రెండు మండలాలలో ఉన్నటువంటి ఇసుకను పరకాల ప్రాంతాలలో డంపు చేసుకుంటూ పట్టణ ప్రాంతాలకు విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారు ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం ఇన్సూరెన్స్ ఉన్న బండి ఒక్కటి కానరావడం లేదు ఇంత విచ్చలవిడి దందా జరుగుతున్న ఎందుకు పట్టించుకోకపోవడం లేదు అని ప్రజలు వాపోతున్నారు. తక్షణమే ఇసుక దందానుఅరికట్టి సహజ వనరులను కాపాడాలని కోరారు. రాత్రనకా పగలనకా అక్రమ సంపాదన కోసం విచ్చలవిడి దందా కొనసాగిస్తున్నారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం







**పర్వతగిరి/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కన్వీనర్ బత్తిని దేవేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కుందూర్ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే స్థానిక ఎన్నికల సమయంలో పార్టీ విజయానికి అదనపు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో జెండాను ఎగురవేయాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యకర్తలకు ఇచ్చిన సందేశాన్ని కో-కన్వీనర్ గొల్లపల్లి సంతోష్ కుమార్ కార్యకర్తలకు చదివి వినిపించారు. అనంతరం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు చీపురు పట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుడికాల శ్రీధర్, పిచ్చిరెడి, జలెందర్, ప్రతాప్ రెడ్డి, వీరస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**వర్ధన్నపేటలో..**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని భారతీయ నాటక కల సమితి ప్రాంగణంలో వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షురాలు కొండేటి అనిత ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి నాంపల్లి శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పార్టీ విషయాలు, సిద్ధాంతాలు పార్టీ ఆవిర్భావ ఆవిష్యకత, పార్టీ కార్యకర్తలు, నాయకులు 45 సంవత్సరాలనుండి ఎదురుకున్న ఒడిదుడుకులు పార్టీ అంచెలను ఎదిగే విధానం, పార్టీ నిర్మాణం, దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ, చరిత్రాత్మక విజయాలతో పాటు పలు విషయాలపై చర్చించారు. అనంతరం గుడి, బడి, ధవాఖాన కార్యక్రమంపై చర్చించి వివిధ గ్రామాల డివిజన్లకు నూతన ఇంచార్జిలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మైస రాము, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్ రావు, మండలం మాజీ అధ్యక్షులు రాయపురం కుమారస్వామి, సిద్ధం శ్రీనివాస్, పెద్దురి రాజు,బొంపెల్లి దేవేందర్రావు, తేజ్యనాయక్,సోమిరెడ్డి రెడ్డి,ఐత రవి కుమార్, విష్ణు, వడ్లకొండ మణిదీప్, సోమేశ్వరావు, ఎం పి అనిల్, మల్లెపాక అనిల్, దోమకొండ శ్రీనివాస్, అకోజు సాంబయ్య, యాకుబ్, వినోద్, సంపత్, మహంత్, నజీర్, గిరిప్రసాద్, గణేష్, పులిరాజు, దయాకర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ న్యూస్ ఛానల్ పై చర్యలు తీసుకోవాలి




**రాయపర్తి/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నా రాజ్ న్యూస్ ఛానల్ యజమాన్యంపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో రాజ్ న్యూస్ ఛానల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి,ఇన్చార్జ్ ఝాన్సిరాజేందర్ రెడ్డి లపై నిరాధారణమైన తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న రాజ్ న్యూస్ ఛానల్ యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న ఫేక్ యూట్యూబ్ ఛానల్ లతో సమాజానికి ప్రమాదం ఉందని అన్నారు. యూట్యూబ్ ఛానల్ యజమాన్యం ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కుటుంబానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వికృత చేష్టలు మరో మారు పునరావృతమైతే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య,ఆకుల సురేందర్ రావు, టి కృష్ణమాచార్యులు,మాచర్ల ప్రభాకర్,గోవర్ధన్ రెడ్డి,ఎండీ అఫ్రోజ్, గారే బిక్షపతి,లెతాకుల యాదవ రెడ్డి, చిర్ర శ్రీధర్, రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ పకడ్బందీ గా నిర్వహించాలి

## -మున్సిపల్ కమిషనర్ నరసింహా





**సత్తుపల్లి/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):** చెత్త సేకరణ పకడ్బందీ గా నిర్వహించాలని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ అన్నారు. శనివారం పట్నంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. మురుగు కాలవల్లో నీరు ఎక్కడ నిలువ ఉండకుండా చూసుకోవాలని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, చెత్త సేకరణ పకడ్బందీ గా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పౌరులకు పారిశుద్ధ్య సేవలు విస్తరిస్తున్నామని తెలిపారు. ఏ ప్రాంతంలోనైనా సమస్య ఉంటే మా సిబ్బందికి తెలియచేసినట్లైతే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పేద ప్రజలకు సేవ చేయటంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందుండాలి.

## -సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్





**సత్తుపల్లి/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):**పేద ప్రజలకు సేవ చేయటంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందుండాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ అన్నారు. శనివారం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. సత్తుపల్లి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ తో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలు, పలు సమస్యలు గురించి చర్చించి డెవలప్మెంట్ కమిటీ సమావేశం అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ని పరిశీలించారు. ఆసుపత్రి పరిశుభ్రత, డాక్టర్స్ సిబ్బంది వివరాలు, ఇన్ పెషేంట్స్, ఔట్ పేషంట్స్ వివరాలు తెలుసుకొని రికార్డ్స్ పరిశీలించి, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఇన్ పెషేంట్ లకు అందించే భోజనంను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరడెంట్ కేవీల్, ఆసుపత్రి డాక్టర్స్, మెడికల్ ఆఫీసర్,సత్తుపల్లి ఆసుపత్రి సొసైటీ డెవలప్మెంట్ కమిటీ మోరీశెట్టి సాంబశివరావు, ఎండీ ఫయాజ్ అలీ, ఈనపనూరి కుమారి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, కమల్ పాషా, సామెలు, మానుకోట ప్రసాద్ సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వధించిన ఎర్రబెల్లి



రాయపర్తి/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గడ్డం నర్సయ్య కూతురి వివాహ వేడుకలో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గజవెల్లి ప్రసాద్, కొమ్ము రాజు,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

## - వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి.



**రాయపర్తి/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే గిట్టుబాటు ధర లభిస్తుందని వద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జితురం తండా, రాయపర్తి, మహబూబ్నగర్, బంధనపల్లి, కొత్తూరు, రాగన్న గూడెం, పెరికేడు, గట్టికల్, కొండాపురం, ఉకల్, బాలు నాయక్ తండ, సన్నూరు, వెంకటేశ్వర పల్లి, పోతిరెడ్డిపల్లి, జగన్నాథపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర తోపాటు 500 బోనస్ పొందాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగొద్దని ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కిరణ్ కుమార్,మార్కెట్ డైరెక్టర్లు కాజామియా, పుల్లూరి దామోదర్, పెండ్లి మహేందర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు,కృష్ణమాచార్యులు, ఉల్లెంగుల యాదగిరి,రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎండీ అఫ్రోజ్,ఎండీ ఉస్మాన్, ఏసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎండి నయీమ్, పాల్వంచ కోటేశ్వర్, కందికట్ల రాజయ్య,ఎండి మహిముద్, గారే బిక్షపతి, ఎస్కే రఫీక్, రామా నాయక్, కందికట్ల యాకయ్య, పెండ్లి మొగిలి, బాసటి కిషన్ రావు, వివిధ గ్రామాల సిఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయోలా పాఠశాల ఘటనపై
# విద్యాశాఖ అధికారి విచారణ

**- ఉపాధ్యాయురాలిని తొలగించిన యాజమాన్యం**



**పర్వతగిరి/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండల కేంద్రంలోని లయోలా పాఠశాలలో జరిగిన ఘటనపై శనివారం మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి విచారణ చేపట్టారు. ఉపాధ్యాయురాలు యూకేజీ విద్యార్థిని కొట్టిన విషయం పత్రికల్లో ప్రచురితమైన కారణంగా విచారణ చేపట్టినట్లు తెలిపారు. జరిగిన ఘటనపై పాఠశాల యాజమాన్యాన్ని వివరణ కోరగా సంఘటనకు బాధ్యత వహిస్తూ క్రమశిక్షణ చర్యల కింద సంబంధిత ఉపాధ్యాయురాలిని పాఠశాల నుండి తొలగిస్తున్నట్లు యాజమాన్యం నిర్ణయం తీసుకుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు చేపడతామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి లయోలా పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విద్యార్థులను కొట్టడం, గాయపర్చడం లాంటివి నిబంధనలకు విరుద్ధమైన చర్యలని అన్నారు. ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. పాఠశాల యాజమాన్యం ద్వారా లిఖితపూర్వక వివరణను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.

## మతి స్థిమితం లేని మహిళకు ఆశ్రయం



**పర్వతగిరి/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి నుండి మహిళా హెల్ప్ లైన్ 181కి కాల్ చేసి ఒక మహిళ ఒంటరిగా గ్రామంలో తిరుగుతుంది. తన మానసిక పరిస్థితి బాలేదని చెప్తూ తనకి షెల్టర్ కల్పించవలసిందిగా సఖి సెంటర్ కి సమాచారం తెలిసింది. వెంటనే సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీలత ఆదేశానుసారం సఖి సెంటర్ కౌన్సిలర్ నూర్జహాన్, కేస్ వర్కర్ స్వప్న లు సదరు మహిళను రెస్క్యూ చేసి తీసుకురావడానికి పర్వతగిరికి వెళ్లారు. స్థానిక పోలీసులకి సమాచారం ఇవ్వగా వారు కూడా రెస్క్యూ లో పాల్గొన్నారు. సఖి సిబ్బంది పర్వతగిరికి చేరుకోగా కాలర్ చెప్పిన సమాచారం మేరకు ప్రదేశానికి వెళ్ళినప్పటికీ సదరు మహిళ ఆ ప్రదేశంలో లేదు. చుట్టుపక్కల వారిని కనుక్కొని తాను సోమారం గ్రామం వైపుగా వెళ్ళిందని స్థానికులు చెప్పారు. అటువైపుగా ఆమెను వెతుక్కుంటూ వెళ్ళగా సదర్ మహిళ దొరకింది. అధికారులు తనతో మాట్లాడగా తను కొన్ని వివరాలు తెలిపారు. తన పేరు మల్లమ్మ, తను ఒక పంజాబీ డ్రెస్ లో ఉన్నారు. తన వయసు దాదాపు 50 సంవత్సరాలు పైబడి ఉంటారు. తన ఊరు సరూర్ నగర్, కొత్తపేట హైదరాబాద్ దగ్గర నివాసం ఉంటానని ఒక క్యాంటీన్ పేరు కూడా తను చెప్పింది. కానీ మిగతా విషయాలేవీ తను సరిగ్గా మాట్లాడలేకపోవడం ఎంతసేపు మాట్లాడినా తను సహకరించకపోవడము వెహికల్ ఎక్కకపోవడం వల్ల పోలీసుల సహాయంతో తనను వెహికిల్ ఎక్కించి, సర్వీస్ సెంటర్ వరంగల్ కి తీసుకు వెళ్లారు. అనంతరం ఆమె చెప్పిన వివరాల ఆధారంగా అడ్రస్ ట్రేస్ అయ్యే వరకు తనను వసతి నిమిత్తం వరంగల్లోని కాశీబుగ్గ మదర్ తెరిసా హోమ్ లో చేర్పించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థుల అభ్యున్నతికి కృషి



**పర్వతగిరి/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి పిఎం శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు 2వ, శనివారం పేరెంట్, టీచర్ మీటింగ్ సందర్భంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అపర్ణ సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా పాఠశాలకు వచ్చిన కంప్యూటర్లు, బీరువా, అటల్ టింకరింగ్ ల్యాబ్, టీవీ లను చూపించారు. ఈ సౌకర్యాలు అన్ని పాఠశాలకు ఏర్పాటు కావడం పట్ల, పాఠశాల పిఎం శ్రీ యోజనకు సెలెక్ట్ అవటం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఓ, ప్రిన్సిపల్ పి.అపర్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వాతి, ఉపాధ్యాయ బృందం, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, మేకరీ మల్లికార్జున్, మజ్జిగ అనిల్ రావు, గోపాల్, యాకూబ్, శ్రీవిద్య, లావణ్య, కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత,
## 'వనజీవి రామయ్యకీ ఘన నివాళి

**- ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి**



**ఖమ్మం/ఏప్రిల్12జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం నగరం: పద్మశ్రీ అవార్డు గ్రహీత, 'వనజీవి రామయ్యగా సుపరిచితులైన దరిపల్లి రామయ్య శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా రెడ్డిపల్లికి చెందిన రామయ్య పర్యావరణవేత్తగా, సామాజిక కార్యకర్తగా జీవితాంతం మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం కోసం అంకితమయ్యారు, వారి మరణ వార్త తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , రామయ్యా పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారివెంట టీడీపీ నాయకులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్, నీరుడు రాంబాబు, రాయప్ప, నారపోగు ప్రసాద్ బాబు, తదితరులు ఉన్నారు.





# రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలి

## మాజీ ఎంఎల్ఏ సండ్ర




**సత్తుపల్లి/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):** రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణం లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి మున్సిపాలిటీ, మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరైనారు.ముందుగా ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, సమావేశానికి వచ్చిన నాయకులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించాలి. అనంతరం సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాబోతున్నామని, .ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 27 న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని,ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.పార్టీ రజోతోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలో ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఇన్ని రోజుల్లో అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిలు నాకించే విదంగా వారి పాలన ఉందని,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం తప్ప కొనుగోళ్లు లేవని తెలిపారు.సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం వారి ఖజానా లో వేసుకుని వాడుతున్నారని,మనం అధికారంలో ఉన్నప్పుడు మన నిధులు మన ప్రాంతానికే ఉపయోగించేవాళ్ళమని తెలిపారు. గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేడని, హెచ్ సి యు లో పర్యావరణం ప్రమాదం లో పడిందని తెలిపారు.కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమని,ఇప్పుడు కళ్యాణ లక్ష్మీ లేదు,షాది ముబారక్ లేదన్నారు.అధికారంలోకి రావడం కోసం దళితులకు,రైతులకు మాయమాటలు చెప్పిరని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని,పారిశుధ్యం మీద శ్రద్ధ లేదని తెలిపారు.

కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు,రుణమాఫీ లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని,ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు.ప్రజలు,రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ కేటీఆర్ మాత్రమే అన్నారు.అనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ,మండల ముఖ్య నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్నారు గూడెం గ్రామానికి సేవ చేయడం నా అదృష్టం

**-ఖమ్మం జిల్లా ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచార్యులు**







**తల్లాడ/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):ద** అన్నారు గూడెం గ్రామానికి సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తానని ఖమ్మం జిల్లా ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచార్యులు అన్నారు. శనివారం తల్లాడ మండలం లోని అన్నారు గూడెం గ్రామాన్ని ఖమ్మం జిల్లా ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచార్యులు సందర్శించారు.

ఈ సందర్భంగా అన్నారు గూడెం వాసులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో సాయిబాబా కళ్యాణ మండపంలో సభా కార్యక్రమాన్ని నిర్వహించినారు గ్రామస్తులు వారిని అభినందనలు తెలుపుతూ శాలువలతో సత్కరించినారు. అనంతరం శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ నేను ఈ గ్రామములో పుట్టి పెరిగి పదవ తరగతి వరకు ఈ పాఠశాలలో చదువుకున్న వాడిని ఈ గ్రామస్తులందరితో కూడా నాకు సోదర సన్నిహిత్యము కలదని తెలిపారు నేను మా గ్రామాన్ని దర్శించడం నాకు ఎంతో ఆనందంగా ఆహ్లాదభరితంగా ఉందన్నారు నేను ఈ గడ్డపై పుట్టిన వాడిని నా శక్తి మేరకు గ్రామానికి ఇతోధికంగా సహాయ పడతానని నాజన్మభూమి రుణం తీర్చుకుంటానని తెలిపారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో కరెంటు సమస్యలు ఉన్నాయని పలు సమస్యలను విన్నవించినారు శ్రీనివాసాచారి గారు మా గ్రామము నుండి పుట్టిన బిడ్డని మా అన్నారు కూడా గ్రామానికి ఎంతో గర్వకారణంగా ఉందని వారు ఈ గ్రామాన్ని కి పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు అభి అభినందనలు తెలియజేస్తూ మా గ్రామానికే కాకుండా జిల్లా వ్యాప్తంగా వారి సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని జిల్లాకే వన్నె తెస్తారని తెలిపారు వారు గ్రామంలో పాత మిత్రులందరని కలుస్తూ కలియతిరి అంనతరం అంకమ్మ తిరుణాల సందర్భంగా అంకమ్మ గుడిలో జరిగే అన్నదాన కార్యక్రమాన్ని హాజరై అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామాలయాన్ని దర్శించారు.ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ వాసులు ఆపద వెంకట రామారావు దొడ్డ శ్రీనివాస్ రావు తుమ్మలపల్లి రమేష్ దుగ్గినేని సత్యనారాయణ పులి వెంకటేశ్వర్లు పొన్నం కృష్ణ దొడ్డాచిన్న శ్రీనివాసరావు ఆపతి క్రిష్ణయ్య దూదిపాల రాణా ప్రతాప్ ఆపతి పెద్ద రామారావు పాపినేని మధు గాదేకృష్ణారావు కొమ్మినేని శరభంద గుమ్మా నరేష్ పులి వెంకట నరసయ్య గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు తల్లాడ ఎలక్ట్రిసిటీ ఏ డి ఈ సతీష్ ఏఈ ప్రసాద్ కుర్నవల్లి ఏఈ దారా కృష్ణారావుతల్లాడ ఎలక్ట్రిసిటీ సిబ్బంది ఫోర్ మెన్ రంగయ్య ఎల్ ఐ శంకర్రావు ఎస్ ఎల్ ఐ శ్రీనివాసరావు లైన్మెన్ సూర్యప్రకాష్ సబ్ ఇంజనీర్ సతీష్ శరత్ ఎలక్ట్రికల్ సిబ్బంది గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సత్తుపల్లి తో వనజీవికి అనుబంధం
# నేటికీ ఆయన నాటిన మొక్కలు గుర్తుగా.

## వనజీవి మృతి పట్ల సంతాపం







**సత్తుపల్లి/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):** పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి (వనజీవి) రామయ్య శనివారం ఆకస్మిక మృతి పట్ల శనివారం సత్తుపల్లిలో పలువురు సంతాపం తెలిపారు. వృక్ష ప్రేమికుడిగా ఆయన సత్తుపల్లి లో నాటిన మొక్కలు నేటికీ పూలు పూస్తూ, కాయలు కాస్తూ, నీడనిస్తున్నాయి.హరితహారం లో భాగంగా వనజీవి రామయ్య తన సతీమణి జానకి తో కలిసి పలు సందర్భాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. 2017లో విశ్వశాంతి విద్యాలయంలో ఆయన నాటిన కదంబ మొక్క పెరిగి పెద్దదై నేడు విద్యార్థులకు నీడనిస్తుంది. పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భంగా సత్తుపల్లిలో వెనకబడిన తరగతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్వశాంతి లో ఏర్పాటుచేసిన సమావేశంలో మొక్కలు పెంపకం ఆవశ్యకత గురించి వివరించారు.చెట్లను పెంచిన వారు చరిత్రలో నిలుస్తారని, జీవరాశి మనుగడకు చెట్లే శ్రీరామరక్ష. చెట్లను మించిన దైవం లేదు .ప్రతి చెట్టులోనూ దైవం చూడాలి .వృక్ష సంపద ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి అని హితవు పలికారు. నేటి మొక్కలే రేపటి చెట్లని, మొక్కలను ప్రేమించుమన్నా, చెట్లను పెంచుమన్నా,దండి మెండుగా వానలు కురవాలంటే.మెండుగా మొక్కలు పెంచాలని పాటలు పాడుతూ విద్యార్థులను ఆలోచింపజేశారు.పలువురు సంతాపం: వనజీవి రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో సృజన సాహితీ సంస్థ, లైవ్ స్వచ్ఛంద, నవరస కళాపరిషత్ బాధ్యులు గార్లపాటి రామకృష్ణ, బొల్లెపల్లి మధుసూదన రాజు, గండ్ర కిషోర్ కుమార్ రెడ్డి, గాదిరెడ్డి రాంబాబు రెడ్డి, గట్టే వాసు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## డాక్టర్ పట్టా పొందిన చైతన్య



**పర్వతగిరి/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరిమండలం గోపనపల్లి గ్రామానికి చెందిన గుండమాల మహేందర్ - రమాదేవిల కుమార్తె డాక్టర్ చైతన్య 2019 సంవత్సరంలో గవర్నమెంట్ కోటాలో ఎంబిబిఎస్ సీటు సీట్మినేని మెడికల్ అఫ్ సైన్సెస్ నార్కట్ పల్లి నందు పొంది, శనివారం మొదటి ర్యాంక్ లో ఉత్తీర్ణత సాధించింది. ఎంబిబిఎస్ పట్టా పొందిన డాక్టర్ చైతన్యను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి

**పర్వతగిరి/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలంలో వేర్వేరు ఘటనల్లో శనివారం ఇద్దరు మృతి చెందారని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన బరిగెల గోపమ్మ( 65) అనే మహిళ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు చింతపట్ల కృష్ణ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాకపోవడంతో తనకు వరుసకు కూతురు అవుతున్న గద్దల యశోద భర్త పరమేశ్వర్ ఇచ్చిన దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా, బరిగెల గోపమ్మ శుక్రవారం పోలకమ్మ చెరువు నందు శవమై తేలగా, శవ పంచనామానంతరం మృతదేహాన్ని ఆమె బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. మరో ఘటనలో అనంతరం గ్రామానికి చెందిన మొగుళ్ళ ఎంకులు(74) గత 6 నెలల నుండి హైబీపీ, కడుపు నొప్పితో బాధపడుతూ ఆర్ఎంపీ వద్ద వైద్యం చేసుకునేవాడు. అయినా తరచూ ఇట్టి విషయం గురించి బాధపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం వ్యవసాయ పనులకు వెళ్తానని చెప్పి గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా ఆయన కుమారుడు వినోద్ కుమార్ ఎంజీఎం హాస్పిటల్ కు అక్కడి నుండి ఎన్.ఎస్.ఆర్ ఆరేపల్లి హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడు వినోద్ కుమార్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తల్లిని చంపిన తనయుడి లొంగుబాటు

**పర్వతగిరి/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని గుడి తండాకు చెందిన భూక్య రంగమ్మను ఆమె పెద్ద కుమారుడు భూక్య రవి కొట్టడం వలన చనిపోయిన విషయం తెలిసిందే. ఇట్టి విషయమై పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం నిందితుడు భూక్య రవి పోలీస్ స్టేషన్ నందు సరెండర్ కాగా అతనిని రిమాండ్ నిమిత్తం తరలించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## దామచర్ల లోని హనుమాన్ జయంతి ర్యాలీ



దామచర్ల/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త): దామచర్ల హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం దామచర్ల మండలంలోని ఎర్ర నామ్ కాలనీ వాసులు ర్యాలీ తీయడం జరిగింది. ఈ ర్యాలీ ఎర్ర నామ్ కాలనీ నుండి ప్రారంభించి రామాలయం గుడి దగ్గరికి వచ్చి అక్కడినుండి పక్కనే ఉన్న రాళ్ళ వాగు తండ లో హనుమాన్ టెంపుల్ ఉండడంతో ఆ ఊరికి ర్యాలీగా వెళ్లి అక్కడ ఉన్న ఆంజనేయ స్వామిని దర్శించుకొని తిరిగి దామరచర్లకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర నామ్ కాలిని పిల్లలు పెద్దలు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబాని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వర్ధన్నపేట/ఏప్రిల్12(జర్నలిస్ట్ వార్త):**మాజీ వైస్ ఎంపీపీ మోడెం కుమారస్వామి తండ్రి మోడెం యాకయ్య చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులర్పించారు. శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మోడెం కుమారస్వామి తండ్రి టీ న్యూస్ జర్నలిస్ట్ మోడెం రఘుమాధవ్ తాతయ్య మోడెం యాకయ్య(85) ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మోడెం యాకయ్య చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట మాజీ సర్పంచులు పెంచాల కుమారస్వామి, రాయపురపు కుమారస్వామి, నాయకులు నాంపెల్లి కుమారస్వామి, పెద్దగోని కవిరాజు, కత్తి వేణు, జోగుల కుమారస్వామి, సట్ల కుమారస్వామి, రాజు, కారంగుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం చేరాలి : కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ

**సత్తుపల్లి/ఏప్రిల్ 12(జర్నలిస్టు వార్త):** విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం చేరాలని మదర్ తెరిసా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ అన్నారు. శనివారం సత్తుపల్లి లోని మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో 24వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్షికోత్సవంలో భాగంగా గత 30 రోజుల నుండి కళాశాలలో వివిధ విభాగాల నుండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు క్రీడ,సృజన, ఎవనిక. అను కమిటీల ద్వారా వివిధ పోటీలను నిర్వహించడంజరిగిందన్నారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయుటకు విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను ఎలా సాధించాలి అనే అంశంపై దిశ నిర్దేశం చేయుటకు ముఖ్య అతిథి జేఎన్టీయూహెచ్ త్రిబుల్ ఈ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్వి రమణ. గౌరవ అతిథి 15వ బెటాలియన్ టీజీఎస్పి బి గంగారం అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ఎస్డి రంగారెడ్డి. ప్రత్యేక అతిథి సూపరిండెంట్ ఆఫ్ సబ్ జైల్ సత్తుపల్లి యు కుటుంబ రాజు. హాజరైనట్లు తెలిపారు. కళాశాల 24 వ వార్షికోత్సవ ముగింపు వేడుకలలో ఆయన స్వాగత ఉపన్యాసమిస్తూ మదర్ తెరిసా విద్యాసంస్థల స్థాపించి నేటికి 24 సంవత్సరాలు అయిన ఈ కాలవ్యవధిలో కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ కోర్సులైన డిప్లమో, ఇంజనీరింగ్, అగ్రికల్చర్, డిప్లమో, బిటెక్, బి ఫార్మసీ, ఎంటెక్, ఎం ఫార్మసీ,




ఎంబీఏ, డిఎడ్ మరియు బీఈడీ సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎందరో విద్యార్థినీ విద్యార్థులను బంగారు భవిష్యత్తుతో కూడిన ఉద్యోగులుగా తీర్చి దిద్ది నట్లు పేర్కొన్నారు గ్రామీణ వాతావరణం లో నిర్వహిస్తున్న కళాశాల అయినప్పటికీ కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తీసుకోకుండా అత్యంత అనుభవంతో కూడిన అధ్యాపక బృందంతో ఆధునిక లేబరిటరిలలో మంచి ప్రాక్టికల్ నాలెడ్జ్ ని కమ్యూనికేషన్ స్కిల్స్ ను నేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు, తమ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ఎందరో విద్యార్థిని మరి విద్యార్థులు వారి కోర్స్ ఆఖరి సంవత్సరంలోనే వివిధ కార్పొరేట్ కంపెనీలలో కొలను సాధించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 151 మంది విద్యార్థులు అత్యంత పారితోషకంతో కొలువులు సాధించారన్నారు అందువలన నేటి యువత కాలానుగుణంగా వచ్చే మార్పులకు అనుగుణంగా సాంకేతిక అభివృద్ధి పరచుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు తర్వాత కళాశాల వైస్ ప్రెసిడెంట్ శ్రీ కొత్తూరు ప్రభాకర్ డైరెక్టర్ డాక్టర్ కందిముళ్ల కృష్ణారావు ప్రసంగిస్తూ, విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి మంచి నాలెడ్జిని పొంది ప్రభుత్వ ప్రైవేటు రంగంలో కొలువులు సాధించి మీ తోటి వారికి సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు తమ కళాశాలలో చదివిన ఎందరో విద్యార్థులు దేశ విదేశాలలో ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు చేస్తూ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జెఎన్టియుహెచ్ త్రిబుల్ ఈ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్వి రమణ ప్రసంగిస్తూ ప్రణాళిక బద్ధ విద్య లక్ష్యాన్ని సాధిస్తుందన్నారు గ్రామీణ ప్రాంతంలో మదర్ తెరిసానే మహోన్నత వ్యక్తి పేరుతో కళాశాలను స్థాపించి 24 సంవత్సరాలుగా నైపుణ్యంతో కూడిన సమర్థవంతమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్న మేనేజ్మెంట్ వారికి అభినందనలు తెలియజేశారు అందువలన నేటి యువత కాలానుగుణంగా సాంకేతికతను అభివృద్ధి పరచుకొని నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యను ప్రణాళిక బద్దంగా చదవటం ద్వారా మీరు ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అన్నారు, అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థిని విద్యార్థులు తరగతి బోధనతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జిని టెక్నికల్ స్కిల్స్ ను ఎక్కువ అభివృద్ధి పరుచుకోవాలన్నారు కంప్యూటర్ లాంగ్వేజ్ మరియు కోడింగ్లపై పట్టు సాధించాలన్నారు తద్వారా ప్రభుత్వ ప్రైవేటు రంగంలో కొలువులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు. చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ కొత్తూరు ప్రభాకర్ రావు, డైరెక్టర్లు డాక్టర్ కందిమల్ల కృష్ణారావు, శ్రీ కొత్తూరు సత్యనారాయణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి. బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్విఆర్ దీక్షితులు. అగ్రికల్చర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎం అజయ్. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఏ బి శ్రీనివాసరావు. ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ ఎస్కే జాకీర్ హుస్సేన్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుగా ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి

- తెలంగాణ ఉద్యమ సమయంలో తమకున్న ఆస్తులెన్ని?
- పరిపాలన తరువాత కూడా పెట్టుకున్న ఆస్తుల వివరాలు ఏమిటి?
- దొరల పాలన, ప్రజాపాలనకు తేడా ఏంటో ప్రజలు గమనిస్తున్నారు
- తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది సోనియమ్మ దయవల్ల
- రాజ్యాంగం కల్పించిన హక్కుతో ఉద్యమాలను అడ్డుపెట్టుకున్నారు
- 10 సంవత్సరాలు కెసిఆర్ దొడ్డిదారిన ముఖ్యమంత్రి అయ్యారు
- నిలువ నిధులతో అప్పగించిన రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిన మీరా విమర్శించేది?
- 2 పర్యాయాల పాలన తర్వాత ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం లభించింది
- పేద ప్రజల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోంది
- ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తున్న నాయకునిపై బురదజల్లే కుట్రలు చేస్తున్నారు
- వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు
- వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



**వర్ధన్నపేట/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ముందుగా ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేసి, ఏప్రిల్ 27న వరంగల్ లో సభను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉద్యమంలో ఉన్నప్పుడు వారికి ఉన్న ఆస్తుల విలువ ఎంత? 10 సంవత్సరాల పాలన తర్వాత పెరిగిన ఆస్తుల విలువ ఎంతో చెప్పాలన్నారు. నాటి ప్రభుత్వ పాలన, నేడు ప్రజా ప్రభుత్వ పాలన విధానాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తల్లి సోనియాగాంధీ దయ వల్ల, అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కుతో ఉద్యమాలను అడ్డుపెట్టుకొని, దొడ్డి దారిన10 సం:రాలు కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు. నిజం చెప్పాలంటే రెండు పర్యాయాల పాలన తర్వాత నిజమైన స్వాతంత్ర్యం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు లభించిందన్నారు. నిజాం పాలన నుంచి విముక్తి పొందిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు మళ్లీ మాయమాటలు విని మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. పేద ప్రజలకు పథకాల పంపిణీ చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు దగ్గరవుతుందని కుట్రపూరిత విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల శ్రేయస్సు కోరుతూ నాణ్యమైన, నిజాయితీగల పరిపాలన అందిస్తూ, జయహో అనిపించుకుంటున్న ప్రజా నాయకుడి పై ఇష్టం వచ్చినట్లుగా దురదజల్లే రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. తెల్లవారితే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏ విధమైన సంక్షేమ పథకాలను చేరువ చేయాలి, ప్రజలకున్న కష్టాలను ఎలా తొలగించాలి, రైతాంగాన్ని ఎలా కాపాడుకోవాలి, రాష్ట్ర అభివృద్ధికై అనుక్షణం పరితపించే ప్రజా నాయకుడిపై విమర్శలు చేసే నైతిక బాధ్యత బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. దిగజారుడు మాటలు మాట్లాడి ప్రజలను మభ్యపెడుతూ ప్రజల్లో మనుగడ కనుమరుగవుతుందనే బాధతో ముఖ్యమంత్రి పై పిచ్చిగా మాట్లాడుతున్నారు. మీలాంటి వ్యక్తులను ఎదుర్కోవడానికి నియోజకవర్గస్థాయి సరిపోతుందన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన సవాళ్లను వారు స్వీకరిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై అమాయకంగా మాట్లాడడం కాదు, పార్లమెంట్ ఎన్నికల్లో పట్టిన గతే రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదేగతి పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

### వరివేస్తే ఊరేనని రైతులను భయపెట్టిన సంస్కృతి మీదికాదా?

తన ఫాం హౌస్ కు నీళ్ళ కోసం మల్లన్న సాగర్ పరిధి 14 గ్రామాల రైతులపై ఉక్కు పాదం మోపి, అన్యాయంగా రైతుల భూములను అడ్డికి పావుసేరు చొప్పున రైతుల భూములను లాక్కొని వారి జీవితాలను చిన్నాభిన్నం చేసారు. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని చెప్పి తెలంగాణ రైతాంగాన్ని భయపెట్టిన సంస్కృతి మీది కాదా? అంటూ ప్రశ్నించారు. 317 జి.ఓ. ను తెచ్చి ఉద్యోగుల జీవితాలతో ఆడుకున్నారు. ఉద్యోగులకు 20వ, తేది వరకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు. మిగులు బడ్జెట్ తో ఇచ్చిన తెలంగాణా రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారు. బిసి రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి కుదించి బిసిలను మోసం చేసారు. కాంగ్రెస్ పార్టీ హక్కు పత్రాలు ఇచ్చిన పోడు భూములను హరిత హారం పేరుతో లాక్కొని గిరిజనులపై దాడులకు పాల్పడ్డారు. పదేళ్ళలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేక రైతాంగాన్ని మోసం చేసారు. కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను అసంబద్ధంగా నిర్మించి, లక్ష కోట్ల ప్రజా ధనాన్ని గంగలో కలిపారు. మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి నల్లా నీళ్ళు ఇస్తానని చెప్పి వేల కోట్లు దోచుకున్నారు. ధరణి పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసి, ధరణిని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ నాయకులు భూములను అక్రమంగా కాజేశారు. రైతు బంధు పేరుతో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ఫంక్షన్ హాళ్లకు, ప్రైవేటు కాలేజీలకు ప్రజా సొమ్మును పంచి పెట్టారు. ఇలా చెప్పుకుంటూ పోతే పరిపాలించిన పది సంవత్సరాల కాలంలో అన్ని అసంబద్ధంగా నిర్మించిన నిర్మాణాలు, దోచుకున్న లక్షల కోట్లు, రైతులకు మోసం, గిరిజనులకు బెదిరింపులు, ఎకరాల తరబడి భూములను లాక్కోవడం అనేక సందర్భాలు టిఆర్ఎస్ నేతలను విమర్శించేందుకు ఆధారంగా నిలిచాయన్నారు. అలాంటివారికి కాంగ్రెస్ పార్టీ స్వచ్ఛమైన నాయకులను విమర్శించే అర్హత లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ పార్టీల నేతలు

### - కుటుంబ సభ్యులకు మాజీమంత్రి ప్రగాఢ సానుభూతి

**వర్ధన్నపేట/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండల మాజీ వైస్ ఎంపీపీ మోడెం కుమారస్వామి తండ్రి, టీ న్యూస్ జర్నలిస్ట్ మోడెం రఘుమాధవ్ తాతయ్య మోడెం యాకయ్య(85) ఇటీవల మృతి చెందారు. శనివారం సమాచారం తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీల నేతలు బాధిత కుటుంబాన్ని సందర్శించారు. విరివిగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధిత కుటుంబాన్ని సందర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మృతుడు యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ సర్పంచులు పెంచాల కుమారస్వామి, రాయపురపు కుమారస్వామి, నాయకులు నాంపెల్లి



కుమారస్వామి, పెద్దగోని కవిరాజు, సట్ల కుమారస్వామి, రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

#### బిజెపి నాయకుల పరామర్శ

మోడెం యాకయ్యా మృతి చెందిన సమాచారం తెలుసుకున్న బీజేపీ నేతలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకట రమణ మృతుడి




చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట బిజెపి నాయకులు నాంపెల్లి యాకయ్య, రాయపురపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

#### నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మోడెం యాకయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ






సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తూళ్ల రవి, నాయకులు పులి శ్రీనివాస్, మైదం బుచ్చిమల్లు, మల్లెపాక సమ్మయ్య, నాంపెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో సన్న బియ్యం పంపిణీ

**- సామాజిక విప్లవానికి నాంది పలికిన ముఖ్యమంత్రి**

**- తెలంగాణ రాష్ట్రంలో పేద, ధనిక తేడాలు ఉండవు - వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**









**వర్ధన్నపేట/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ముగించుకొని గ్రామంలోని సన్న బియ్యం లబ్ధిదారు మెరుగు రాధిక -రమేష్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక నాయకులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహపంక్తి భోజనం చేశారు. అనంతరం సన్నబియంతో మంచి భోజనం పెట్టిన ఆడబిడ్డ మెరుగు రాధిక -రమేష్ లకు బట్టలు పెట్టి గౌరవించారు. రాష్ట్రంలో ఉన్న ధనిక, పేద అనే తేడాలేకుండా అందరికీ కంచాల్లో ఇక సన్న బియ్యమే ఉండేలా ఇందిరమ్మ రాజ్యంలో సన్న బియ్యం పంపిణీ పథకంతో సామాజిక విప్లవానికి నాంది పలికిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏపి కుమార్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.14 వేల కోట్ల రైతుబంధును ఎగ్గొట్టిన సర్కార్: హరీశ్‌రావు



పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు, నంగునూర్ మండలాల్లో వడగండ్ల వానతో నష్టం జరిగిన పంట పొలాలను ఆయన శనివారం పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ నిజంగా పంటల బీమా చేసి ఉంటే రైతులకు ఎంతో మేలు జరిగేదని అన్నారు. పంటల బీమా చేస్తామని బడ్జెట్‌లో నిధులు కేటాయించి సర్కార్ మొండిచేయి చూపిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆందోళన చెందుతున్న రైతులకు కాంగ్రెస్ కనీసం భరోసా ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ఇప్పటివరకు రైతులకు 40 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని, 60 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. రైతుబంధు కూడా సగం మంది రైతలకు అందలేదన్నారు . వానాకాలం రూ.9 వేల కోట్లు, ఈ యాసంగికి రూ.5 వేల కోట్లు మొత్తం కలిపితే రూ.14 వేల కోట్ల రైతు బంధును రైతులకు ఇవ్వకుండా ఎగ్గొట్టిందని ఆరోపించారు. గత ఎండాకాలంలో పడ్డ వడగండ్ల వానకు సిద్దిపేట నియోజకవర్గంలో 1,350 ఎకరాల్లో పంట నష్టం జరిగితే నేటివరకు ఆ డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఇటీవల కురిసిన వడగండ్లతో జిల్లా వ్యాప్తంగా దాదాపు 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా వేశామని అన్నారు.

# దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే

**- రైతు భరోసాతో పాటు సన్నాలకు 500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్**

**- రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**- వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

**- కొనుగోలు ప్రారంభంలో పాల్గొన్న వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్/ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త): రైతులు క్షేమంగా ఉండాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500 వందల రూపాయల బోనస్ అందిస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ వ్యవసాయ మార్కెట్ వద్ద ఐ.కే.పీ వారి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా అందిస్తూ, సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా, కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డ రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలని ఐ.కే.పీలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవలని సూచించారు.



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

వేసవి నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండెలా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడిక్లీనర్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో త్రి ఫేస్ కరెంట్ తప్పని సరిగా ఉండాలని తెలిపారు. మాయిశ్చరైజ్ శాతాన్ని 17 కు తగ్గకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం వేరు వేరుగా



రెండు బ్యానర్స్ ఏర్పాటు చేసి సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, డిఆర్డీఓ కౌసల్యాదేవి, డిఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**ముగ్గురు మావోయిస్టులు మృతి**



ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):
%చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ఇటీవల ప్రకటించినప్పటికీ వారి కోసం భద్రతా దళాలు సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగిస్తూనే ఉన్నాయి. తాజాగా శనివారం ఉదయం ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏరియా అభయారణ్యం దట్టమైన అడవుల్లో నక్సలైట్లు నక్కి ఉన్నారనే నిఘా వర్గాల పక్కా సమాచారం మేరకు డిఆర్‌జి బీజాపూర్, డిఆర్‌జి దంతవాడ, ఎస్‌టిఎఫ్, కోబ్రా బెటాలియన్లు 210, 202 సంయుక్త బృందాలు ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఒక్కసారిగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపూర్ ఎస్‌పి జితేంద్ర యాదవ్ తెలిపారు. ఇంకా పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందే అవకాశం ఉందని, ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# మేమంతా ఒక్కటే.. విబేధాలు లేవు: బండి సంజయ్





హైదరాబాద్: గత కొంతకాలంగా ఎమ్మెల్యే రాజాసింగ్.. కేంద్ర మంత్రి బండి సంజయ్ మధ్య విబేధాలు ఉన్నాయంటూ పుకార్లు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ పుకార్లకు బండి చెక్ పెట్టారు. రాజాసింగ్‌తో తనకు ఎలాంటి విబేధాలు లేవని బండి స్పష్టం చేశారు. హిందుసమాజ సంఘటితం కోసం పోరాడే నేత రాజాసింగ్ అంటూ ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కలిసి బండి ఆకాశ్‌పురిలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తామంతా ఒక్కటే అని.. తమ మధ్య విబేధాలు లేవని పేర్కొన్నారు. హెచ్‌సియు భూముల బ్రోకర్ ఎవరో కెటిఆర్ బయటపెట్టాలని అన్నారు. అవినీతి ఆధారాలు బయటపెట్టే దమ్ము కెటిఆర్‌కు లేదా అని ప్రశ్నించారు.

# సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ

**: మంత్రి శ్రీధర్‌బాబు**




హైదరాబాద్ ఏప్రిల్ 12(జర్నలిస్ట్ వార్త):అభివృద్ధిని అడ్డుకోవాలన్నదే ప్రతిపక్షాల కుట్ర అని, సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ దుష్ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలను పక్కదారి పట్టించేందుకు బిఆర్ఎస్ ప్ర యత్నాలు చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించా రు. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై గాంధీభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విపక్షాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని ప్రభుత్వం కాపాడిందని, కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివే అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. హెచ్‌సియూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయంటూ విద్యార్థులను ప్రభావితం చేసిన ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు పెట్టబడులు, ఉద్యోగాలు రావొద్దని కొందరు కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

బాండ్ల ద్వారా మ్యుచువల్ పెట్టుబడులను సేకరించాంకంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఎలాంటి వివాదాలు లేవని, సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ఐసిఐసీఐ నుంచి తాము ఎలాంటి లోన్లు తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. టిజిఐఐసి మార్కెట్ ఫోర్‌సెస్ ద్వారా 37 అంతర్జాతీయ సంస్థల నుంచి బాండ్ల ద్వారా మ్యుచువల్ పెట్టుబడులను సేకరించిందని ఆయన తెలిపారు. తక్కువ ఇంట్రెస్ట్ కావడంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఈ నిధులను సేకరించిందన్నారు. రూ.5,200 కోట్ల భూమిని రూ.30వేల కోట్లకు చూపించారని కెటిఆర్ అంటున్నారని, సిబిఐ (సెక్యూరిటీ బ్యూరో ఆఫ్ ఇండియా) అనే రియల్ఎస్టేట్ సంస్థ ద్వారా చేసిన సర్వే ప్రకారం రూ.23 వేల కోట్ల వాల్యూ వచ్చిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సెబీ, ఆర్‌బిఐ కూడా దీనిని నిర్ధారణ చేసిందని ఆయన అన్నారు.

**రూ.9,995 కోట్ల రుణం**

దాదాపు 37 సంస్థలు బాండ్ల కొనుగోలు ద్వారా పెట్టుబడులు పెడుతున్నాయని ఆయన వివరించారు. డిసెంబర్ 5వ తేదీ 2024లో రూ.9,995 కోట్లను బాండ్ల ద్వారా ప్రభుత్వం ఈ నిధులను సేకరించిందన్నారు. 9.35 శాతం ఇంట్రెస్ట్‌తో ఈ నిధుల సేకరణ జరిగిందన్నారు. తీసుకున్న నిధుల నుంచి రుణమాఫీకి రూ.2,146 కోట్లను, రైతుభరోసాకు రూ.5,463 కోట్లను, సన్నబియ్యం కోసం రూ.947 కోట్లను ప్రభుత్వం వినియోగించుకుందని ఆయన తెలిపారు.

సెబీలో రిజిస్టర్ అయిన మర్చంట్ బ్యాంకర్‌ను టిజిఐఐసి నియమించుకుందని ఆయన తెలిపారు. ట్రస్ట్ ఇన్వెస్ట్ ఇండస్ట్రీ సంస్థ ఇతర రాష్ట్రాలకు నిధులను సమకూర్చిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10.09 శాతానికి నిధులను సమకూర్చుకుందన్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టు కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపుగా 11 శాతం వడ్డీకి రుణాలు తీసుకుందని, గత ప్రభుత్వం కంటే తక్కువ వడ్డీకే తమ ప్రభుత్వం రుణాలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. అంతేగాక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని, ఈ రుణమాఫీ టిజిఐఐసీ ద్వారా నిధులు సేకరించి మాఫీ ప్రక్రియను పూర్తి చేశామని ఆయన తెలిపారు.

బిఆర్ఎస్ గతంలో చేసిన తప్పిదాలను ప్రజలు మర్చిపోలేరని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన బాగుందని ఆయనే కొనసాగుతారని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అవినీతిరహిత పాలన చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో అందరూ సమర్ధులేనని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో కెటిఆర్ రూ.10 నుంచి రూ.15 వేల కోట్ల వరకు బ్రోకర్లకు పంపించారని, దాని మీద ఆయన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు..

# రణబీర్ తో నటించాలనేది నా కోరిక



విజయ్ దేవరకొండ మూవీ 'అర్జున్ రెడ్డి' ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం ద్వారా షాలినీ పాండే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రంతోనే షాలిని మంచి గుర్తింపు పొందింది. షాలినీ పాండే స్టార్ హీరోయిన్ అవుతుందని అందరూ భావించారు. అయితే ఆ తర్వాత ఆమె చేసిన సినిమాలు పెద్దగా హిట్ కాకపోవడంతో రేస్ లో ఆమె వెనుకబడిపోయింది. ప్రస్తుతం ఆమె హిందీ, తమిళ సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తోంది. తాజాగా తనకు ఏ హీరోతో నటించాలని ఉందో షాలినీ పాండే ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ తో కలిసి నటించాలనేది తన కోరిక అని షాలినీ పాండే చెప్పింది. అతని కళ్లలో ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంటుందని, నటనలో ఒక మాయ ఉంటుందని తెలిపింది. రణబీర్ తో కలిసి ఒక్క రోజైనా పని చేయాలనేది తన కోరిక అని చెప్పింది. ప్రతి సినిమాలో రణబీర్ నటనలో మార్పు కనిపిస్తుందని కితాబునిచ్చింది.









## జాన్వీ కపూర్‌కు బిర్లా వారసురాలు 5 కోట్ల కాస్ట్లీ గిఫ్ట్...

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కాస్ట్లీ గిఫ్ట్ అందుకున్నారు. సుమారు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమె కానుకగా అందుకోవడం విశేషం. ఇంతకీ జాన్వీకు ఇంతంటి విలువైన బహుమతి ఇచ్చింది ఎవరో తెలుసా! బిర్లా వారసురాలు, ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా కూతురు అనన్య బిర్లా. జాన్వీ కపూర్, అనన్య బిర్లా చాలా కాలంగా మంచి స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ ప్రొడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టారు. అయితే, ఈ బ్రాండ్‌కు జాన్వీ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. తన బ్యూటీ ప్రొడక్ట్స్ బ్రాండ్ కు జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును ఆమెకు గిఫ్ట్‌గా పంపించారని సమాచారం. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది. దానిపై "ప్రేమతో, నీ అనన్య" అని రాసి ఉంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, జాన్వీ కపూర్ గతేడాది 'దేవర'తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తొలి సినిమాతోనే హిట్ కూడా అందుకున్నారు. ఆ తర్వాత ఈ బ్యూటీ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రంలో అవకాశం దక్కించుకుంది.



## విశ్వంభర 'రామ రామ సాంగ్' భక్తితో మెగా పాజిటివ్ వైబ్స్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'విశ్వంభర'. తాజాగా ఈ సినిమా నుంచి 'రామ రామ' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ను మేకర్స్ విడుదల చేశారు. ఎం.ఎం. కీరవాణి బాణీలు సమకూర్చిన ఈ పాటకు సరస్వతిపుత్ర రామజోగయ్యశాస్త్రి లిరిక్స్ అందించారు. శంకర్ మహాదేవన్, లిప్సికా ఆలపించారు. పాట వినసొంపుగా ఉండి, శ్రోతలను ఆకట్టుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. శ్రీరాముడి గొప్పతనం ఈ పాటలో వివరించారు. అలాగే చిరు కూడా తనదైన గ్రేస్‌తో పాటకు డ్యాన్స్ చేయడం చూస్తుంటే ఈ సాంగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం. కీరవాణి సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇక ఇప్పటికే విడుదలైన 'విశ్వంభర' టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు 'రామ రామ' పాట కూడా ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలను పెంచేసింది.

## 25న విడుదల కానున్న సారంగపాణి జాతకం

టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.




## డియర్ ఉమ' ట్రైలర్.. సమ్ థింగ్ స్పెషల్ అనేలా..



తెలుగమ్మాయి సుమయ రెడ్డి తన ఆల్ రౌండర్ టాలెంట్ తో ఇండస్ట్రీలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. రైటర్‌గా కథను రాసి, నిర్మాతగా డబ్బు పెట్టి, హీరోయిన్‌గా నటిస్తూ 'డియర్ ఉమ' అనే చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 18న విడుదలకాబోతుండగా, ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం మాట్లాడిన మాటలు సినిమాపై మంచి అంచనాలు పెంచాయి.ఇందులో హీరోగా పృథ్వీ అంబర్ నటించగా, దర్శకత్వం సాయి రాజేష్ మహాదేవ్ వహించారు. ట్రైలర్ చూస్తే సమ్ థింగ్ స్పెషల్ అనేలా ఉంది. హీరో ఒక సింగర్ కావాలని, హీరోయిన్ ఒక డాక్టర్ కావాలని కలలు కంటారు. అయితే ఇద్దరికి ఎదురైన సంఘటనల నేపథ్యంలో కథ నడవనుందని అర్థమవుతోంది. కార్పొరేట్ ఆసుపత్రుల వ్యాపార ధోరణిపై ఓ బలమైన సందేశాన్ని సినిమాలో చూపించబోతున్నట్టు ట్రైలర్ నుంచే స్పష్టమవుతోంది. రధన్ సంగీతం, రాజ్ తోట సినిమాటోగ్రఫీ కూడా సినిమాకు హైలైట్ కానున్నాయి. ఈ సందర్భంగా సుమయ రెడ్డి మాట్లాడుతూ.. "ఓ మంచి కంటెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా చేశాను. కథ రాస్తున్నప్పుడు ఎంతో విశ్వాసంతో ముందుకు వెళ్లాను. నిర్మాత దొరకకపోయినా, మా అమ్మ నా వెనుక నిలిచింది. ఇది మా ఫ్యామిలీ టీం వర్క్. అందరూ కలసి చేశాం. ఏప్రిల్ 18న మా సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి" అని పేర్కొన్నారు. హీరో పృథ్వీ అంబర్ మాట్లాడుతూ.. "తెలుగులో ఇది నా ఫస్ట్ మూవీ. సుమయ మామూలు హీరోయిన్ కాదు. రైటర్, ప్రొడ్యూసర్‌గా కూడా ఎంత కష్టపడారో చూశాను. నాకు 'దియా' సినిమా తర్వాత మంచి ఫాలోయింగ్ వచ్చింది. ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల మళ్లీ కలవాలన్న ఆశ ఉంది" అన్నారు. %కూశ్రీంశీ =ఖుఁ% – అక్కినేని ఫ్యాన్స్‌కి మరో వంద కోట్ల మూవీ...! మ్యూజిక్ డైరెక్టర్ రధన్ మాట్లాడుతూ.. "సుమయలో ఉన్న ప్యాషన్ నన్ను ఆకట్టుకుంది. మంచి కంటెంట్‌తో చేసిన సినిమా ఇది. పాటలు, ఆర్‌ఆర్ అన్నీ బాగా వచ్చాయి. మిగతా టీం కూడా ఎంతో శ్రమించి ఈ సినిమా చేశారని చెప్పగలను. ఏప్రిల్ 18న థియేటర్‌కు రండి.. 'డియర్ ఉమ'ను చూసి మాకు విజయాన్ని అందించండి" అని కోరారు. మరి ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.

PRINTED,PUBLISHED AND OWENED BY BEZAWADA NAGA BHARGAVI AND PRINTED AT: V PRINT GRAPHICS S-14,ADDEPALLI COMPLEX,GUDIWADA-521-301 , KRISHNA DISTRICT ,ANDHRA PRADESH AND PUBLISHED FROM H.NO 12 /323,TAILORING VEEDHIGUDIVADA -521 301,KRISHNA DISTRICT, ANDHRA PRADESH
EDITOR : BEZAWADA EDUKONDALU,RNI TITLE CODENO: APBIL16314, PHONE NO: 9849044212, EMAIL ID :